మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :167 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 14-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## కలెక్టర్‌పై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతామా..



నమస్తే హైదరాబాద్ : అన్ని రకాలుగా వెనుకబడిన వికారాబాద్ జిల్లా కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే అభివృద్ధిని అడ్డుకునేందుకు ఏకంగా జిల్లా కలెక్టర్ పైనే దాడి చేయిస్తే.. తాము వెనక్కి తగ్గుతామని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రపంచంతో పోటీ పడాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్న భట్టి.. పరిశ్రమలు రావాలంటే భూ సేకరణ జరగాల్సిందేనని తేల్చి చెప్పారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకొచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇక లగచర్లలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడానికి భూసేకరణ అవసరమని పేర్కొన్న భట్టి విక్రమార్క.. ఈ సందర్భంగా భూమి కోల్పోతున్న రైతుల బాధ తమ ప్రభుత్వానికి తెలుసు అని వెల్లడించారు. రైతుల బాధను ఇందిరమ్మ ప్రభుత్వం అర్ధం చేసుకుందని.. భూమి కోల్పోతున్న వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు అక్కడ ఏర్పాటయ్యే పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని తేల్చి చెప్పారు. అయినప్పటికీ కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దాడి చేశాయని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి వారిని దాడికి ఉసిగొల్పారని.. కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సమస్యకు పరిష్కారం దాడులు కాదని.. కలెక్టర్‌తో చర్చించి పరిష్కరించుకోవాలని భట్టి సూచించారు. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తోందని.. ఇందిరమ్మ రాజ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదా అని భట్టి ప్రశ్నించారు. ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని చెప్పారు. ప్రాజెక్టుల కోసం గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. చాలా భూసేకరణ చేశారని.. అప్పుడు ఏనాడూ తాము అందుకు అడ్డుతగలలేదని.. కాదనలేదని గుర్తు చేశారు.

## దశాబ్దాల తర్వాత తొలిసారిగా భారత ప్రధాని..!



నమస్తే హైదరాబాద్ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు ఖండాల్లో మూడు దేశాలు పర్యటించనున్నారు. నవంబర్ 16 నుంచి 21 వరకు ఆయన ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు. గ్లోబల్ సౌత్ నినాదంతో ప్రపంచంలోని దక్షిణ దిక్కున ఉన్న దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రధాని మోదీకి ఈ మూడు దేశాల పర్యటన వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. ఆయా దేశాలతోనే కాదు, ఆ ఖండాలతోనే సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది.ప్రధాని మోదీ నైజీరియా పర్యటన విశేషాలను గమనిస్తే.. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలిసారిగా నైజీరియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధాని మోడీ, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇవి రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయి. భారత్, నైజీరియా దేశాలు 2007 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం అందించే ఒప్పందాలు కూడా ఉన్నాయి. దాదాపు 200 భారతీయ కంపెనీలు నైజీరియాలో ఇప్పటికే 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. ప్రధాని మోదీ ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

## ‘కుల గణన పేరుతో ప్రజల ఆస్తిపాస్తులపై కన్నేశారు’..



నమస్తే హైదరాబాద్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన కార్యక్రమం ప్రజల ఆస్తిపాస్తులు కాజేయడానికేనంటూ వ్యాఖ్యానించారు. ‘తెలంగాణలో 15 పర్సంట్ కమీషన్ పాలన నడుస్తోంది. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదు.ఇప్పుడుకోట్ల యాడ్స్ ఇచ్చి మహారాష్ట్ర ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. తెలంగాణ పైసలన్నీ మహారాష్ట్రలో ఖర్చు చేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లను సుప్రీంకోర్టే కొట్టేసింది. అయినా మైనారిటీ రిజర్వేషన్ల పేరుతో మోసం చేసే కుట్ర జరుగుతోంది. ఇక కుల గణన పేరుతో ప్రజల ఆస్తిపాస్తులపై కన్నేశారు. ఛత్రపతి శివాజీ వారసులారా%ౌ%. మొగల్స్ కోటను బద్దలు కొట్టిన చరిత్ర మీది. కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టండి’ అని మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునిచ్చారు బండి సంజయ్. కాగా నాగ్ పూర్ పట్టణంలో గల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంస్థ కేంద్ర కార్యాలయాన్ని బండి సంజయ్ సందర్శించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వచ్చిన ఆయన అక్కడి నిర్వాహకులతో చాలా సేపు మాట్లాడారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, నవంబర్ 13 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజులపాటు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 21న సాయంత్రం హకీంపేట విమానాశ్రయానికి చేరుకునే ఆమె అక్కడి నుంచి నేరుగా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవానికి హాజరవుతారు. 22న హైటెక్‌సిటీలోని శిల్పకళావేదికలో ‘లోక్‌మంతన్-2024’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై బుధవారం సీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): కుల గణన సర్వేలో పాల్గొంటున్న టీచర్లను కొందరు అధికారులు వేధిస్తున్నారని, తక్షణమే వీటిని ఆపాలని పీఆర్టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. సర్వే గడువును ఐదు రోజులు పొడిగించాలని కోరుతూ పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పుల్గం దామోదర్‌రెడ్డి బుధవారం సీఎస్ శాంతికుమారిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కొన్ని చోట్ల ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సెలవులు దినాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్వే డ్యూటీల్లో ఉండాలని అధికారులు ఆదేశిస్తున్నారని, ఇది సరికాదని చెప్పారు.

2లో

## అధికారులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం.



నమస్తే హైదరాబాద్ : నిరసనలు, ఆందోళనలు శాంతియుతంగా సాగితే ఎలాంటి సమస్య లేదు. కానీ ఏ మాత్రం హద్దులు మీరినా%ౌ% ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన, అధికారులపై చేయి చేసుకున్నా.. భవిష్యత్తు అంధకారమయ్యే అవకాశం ఉంది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి ఘటన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై చేయి చేసుకోవడం, ఇతర అధికారులపై కర్రలు, రాళ్లతో దాడులు చేయడం తీవ్ర దూమారం రేపుతోంది. ఈ నేపథ్యంలో అందోళనలు, ధర్నాల్లో హద్దుమీరి ప్రవర్తించినా.. అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, వారిపై భౌతిక దాడులకు పాల్పడితే ఎదురయ్యే పరిణామాలు చాలా కఠినంగా ఉంటాయి. క్షణికావేశంలో ఏ చిన్న తప్పు చేసినా.. ఆ తదుపరి నమోదయ్యే కేసులు, పెట్టె సెక్షన్లు జీవితాంతం కుమిలిపోయేలా చేస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే స్వయంగా జీవితంలో అంధకారం నింపుకున్నట్లే..వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగులతో దురుసు, అనుచిత ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదని చట్టం చెబుతోంది. ఈ సందర్భంలో అసలు సమస్య పరిష్కారం కాకపోగా%ౌ% కొత్త చిక్కులు వచ్చే అవకాశం ఉంటుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి నుంచి ఉ

2లో

## రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో తీపి కబురు చెప్పింది. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్ ప్రకటించగా.. త్వరలో రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందించేందుకు సిద్ధమైంది. యాసంగి సీజన్ నుంచి అన్నదాతలకు అవసరమైన వ్యవసాయ ఉపకరణాలు, యంత్రాలను రాయితీపై సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

జిల్లాల వారీగా రైతుల నుంచి ఉన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాల జాబితా తయారు చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. వ్యవసాయ పనిముట్లు, యంత్రాల తయారీ సంస్థల సహకారంతో అన్నదాతల్లో అవగాహన కల్పించేందుకు గాను జిల్లాల వారీగా ప్రదర్శనలు సైతం నిర్వహిస్తామని మంత్రి తుమ్మల వెల్లడించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా అన్నాదతలకు ట్రాక్టర్లు, నాగళ్లు, కల్టివేటర్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, తైవాన్ స్ప్రేయర్లు, మొక్కజొన్న ఒలిచే యంత్రాలు, కిసాన్ డ్రోన్లను ప్రతిపాదించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయంలో రైతులకు యంత్రాలు రాకపోవడంతో వ్యవసాయం చేసేందుకు వారికి ఇబ్బంది కలిగిందని విమర్శించారు. తాజాగా రైతుల్లో అవగాహన పెంపొందించడానికి గాను జిల్లాల వారీగా ప్రదర్శనలను ప్రభావవంతంగా నిర్వహించాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ పనిముట్లను అందజేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం ఈ ప్రదర్శనల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మళ్లీ మొదలైన ‘హైడ్రా’ కూల్చివేతలు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ మ్మొదలయ్యాయి. గతకొన్ని రోజులుగా కూల్చివేతలకు బ్రేక్ పడగా.. తిరిగి నేడు మళ్లీ మ్మొదలయ్యాయి. మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో కూల్చివేతలు చేపట్టారు. రెండు బృందాలుగా విడిపోయిన హైడ్రా అధికారులు అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు. రాంపల్లి సమీపంలోని రాజ్‌సుఖ్ నగర్ కాలనీలో మెయిన్ రోడ్డు పక్కన ఉ

2లో

## అధికారులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం.

న్నతాధికారి వరకు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటారు. అలాంటి వారి విధులను గౌరవించాల్సి ఉంటుంది. వారితో సత్ప్రవర్తన కలిగి ఉండడం ఎంతో ముఖ్యం. ఏ ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించినా%ా% వారిపై భౌతిక దాడులకు దిగిన, ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేసినా శిక్షార్హులు అవుతారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

ఒక్కొక్కరికి 150 గృహాలిస్తామని, అంత కన్నా ఎక్కువగా ఇచ్చారని తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని, 15 కార్తీక పౌర్ణమి సందర్భంగా సెలవు మంజూరుచేయాలని, అత్యవసర, ఆరోగ్యరీత్యా సెలవు పెట్టుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ మొదలైన 'హైడ్రా' కూల్చివేతలు..

న్న అక్రమ నిర్మాణాలను జేసీబీల సాయంతో హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. అయితే ఉన్నట్లుండి హైడ్రా అధికారులు, జేసీబీలు రావటంతో స్థానికుల్లో టెన్షన్ నెలకొని ఉంది. తమ నివాసాలు కూల్చేస్తారేమోనని వారు భయపడుతున్నారు. వారికి హైడ్రా అధికారులు భరోసా ఇచ్చారు. తాము అక్రమ కట్టడాలను మాత్రమే నోటీసులు ఇచ్చి కూలుస్తామని.. అనవసరంగా టెన్షన్ పడాల్సిన పని లేదని చెప్పారు.ఇక హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణపై స్థానికులతో మాట్లాడి చర్చించారు. గతంలో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో ప్రస్తుతం 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందన్నారు. స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా కమిషనర్ రాకతో ఆ ప్రాంతంలోని స్థానికులు పెద్ద ఎత్తున ఎక్కడకు చేరుకున్నారు. నివాసాలు కూల్చేస్తారనే భయం తమలో ఉందని స్థానికులు చెప్పగా.. వారికి కమిషనర్ రంగనాథ్ భరోసా ఇచ్చారు.నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ వారికి భరోసా నిచ్చారు. బతుకమ్మ కుంటలో ఎటువంటి కూల్చివేతలు ఉండవని చెప్పారు. కుంటను పునరుద్ధరిస్తామని.. ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దితే మీ నివాసాలకు విలువ పెరుగుతుందని చెప్పారు. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉందని.. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తామన్నారు. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉందని.. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయని చెప్పారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దశల వారీగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి :

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి )శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో భాగంగా మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.బుధవారం డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు చేపట్టిన లింకు రోడ్డు పనులను, రాజీవ్ గృహ కల్పలోని పలు సీసీ రోడ్డు పనులను ఏఈ భాస్కర్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ రు మాట్లాడుతూ..పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు. దాదాపుగా రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల్లో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తిలు, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్వర్లు, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధారాణి, కుమారి, శశికళ, పద్మిని, కీర్తి, పుష్ప, విశాల్, తిరుపతి రావు, శ్రీను, రెబెక, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి : కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మియాపూర్ హొడివిజన్ నాగార్జున ఎన్క్లేవ్ లో హొసామాజిక ఆర్థిక విద్య ఉపాధి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మియాపూర్ హొడివిజన్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హొకుటుంబ వివరాలను హొడిసి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్యునరేటర్ కుటుంబ సర్వే వివరాలను సెకరించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హొ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదం చేస్తుందన్నారు..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు..ఈ సర్వే వలన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. .ప్రజలందరూ సామాజిక కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు వైద్య అధికారి రవి గారు, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ గారు, ఎస్ ఆర్ పి, కనకరాజు ఎస్ఎఫ్ఐ లు వినయ్ , అగమ్య తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో స్వర్ణాకృతి ఆభరణాలు




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) వాణిజ్యరంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ %ా%.బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో%ా% నాణ్యతగా తయారు చేస్తోంది.బుధవారం హొచందానగర్ హొషోరూంలో ' స్వర్ణాకృతి హొఆభరణాల ప్రదర్శన' నిర్వహించింది.అనంతరం చందానగర్ శాఖ నిర్వాహకులుహొ మాట్లాడుతూ వినియోగదారులుహొ స్వర్ణాకృతిహొహొఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ఆభరణాలను తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన%ా% ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఫారెస్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ నవంబర్ 13 నమస్తే హైదరాబాద్

ధర్మసాగర్ మండలం దేవూనూరు, నారాయణగిరి, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాల రైతులకు చెందినటువంటి పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు అటవీ భూములుగా పరిగణిస్తూ రైతులను పంట పొలాల్లోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామాల రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హనుమకొండ %×ణూజ% సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టాలు ఉండి రిజర్వ్ ఫారెస్ట్ కానీ పట్టా భూములను వెంటనే రైతులు దున్నుకోవడానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. వెంటనే సర్వే నిర్వహించి రైతులు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పట్టాదారుల భూములను ఫారెస్ట్ అధికారుల రిజర్వ్ ఫారెస్ట్ కింద ఉందని సాగును అడ్డుకోవడంతో పాటు రైతులను ఇబ్బందులు గురి చేయకుండా చూడాలని అన్నారు.

అటవీ శాఖ వారు రైతుల భూమిని అనధికారికంగా ఆక్రమించడం వల్ల జీవనోపాధి కోల్పోవడం, వారి పూర్వీకుల భూములను కోల్పోయి చాలా కష్టాలు పడుతున్నారని వెల్లడించారు. ఈ భూములు అటవీ శాఖ పరిధిలో నోటిఫై చేశామని తప్పుగా పేర్కొంటూ అటవీ అధికారులు వారి వ్యవసాయ కార్యకలాపాలను అడ్డుకుంటున్నారు. భారతీయ అటవీ చట్టం, 1927లోని సెక్షన్ 4 ప్రకారం భూములు నోటిఫై చేయబడలేదని నిర్ధారించే అధికారిక రికార్డుల ద్వారా ఈ ధృవీకరణ విరుద్ధంగా ఉందన్నారు.. పట్టేదార్ల సరైన సాగు మరియు స్వాధీనానికి అన్యాయంగా అడ్డుతగులుతూ, అనవసర ఇబ్బందులు మరియు బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. వెంటనే సర్వే అధికారులను నియమించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉన్ని హనుమకొండ జిల్లా అటవీ అధికారి లావణ్య , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నూతన ఉపాధ్యక్షులుగా పిల్లి క్రిష్టఫర్ నియమకం



కాజీపేట్ నవంబర్ 13 నమస్తే హైదరాబాద్ హన్మకొండ జిల్లాకాజీపేట్ మండలం బాపూజీ నగర్ కి చెందిన పిల్లి క్రిష్టఫర్ గత ముప్పై సంత్సరాలుగా సామాజిక ఉద్యమాలలో అణగారిన ప్రజల కొరకు నిరంతరం పనిచేసిన పిల్లి క్రిష్టఫర్ ను గుర్తించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పూసల రవికుమార్, అలాగే కేంద్ర ప్రభుత్వ న్యాయ సహాయశాఖ మంత్రి శ్రీరామ దాసు అతవలె, క్రిష్టఫర్ యొక్క సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించి, నియామక పత్రం అందించారు ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పూసల రవికుమార్ మరియు కేంద్ర ప్రభుత్వ న్యాయ సహాయశాఖ మంత్రి శ్రీరామ దాసు అతవలె గారు నా యొక్క సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించి, నియామక పత్రం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాగారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

- సిబ్బంది బాధ్యతగా పని చేయాలి
- బాగా పని చేసే వారికి రివార్డ్స్, ప్రోత్సాహకం ఉంటుంది - ఎస్పీ




నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 13)

పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం నాగారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ ఐలయ్య, స్టేషన్ సిబ్బంది ఎస్పి సన్ ప్రీత్ సింగ్ కి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. అనంతరం ఎస్పీ సిబ్బంది యూనిఫాం, పరేడ్ ను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్, పిర్యాదు నిర్వహణ, స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అన్నారు. ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. సాంకేతికతను సద్వినియాగం చేసుకుని జట్టుగా పని చేయాలని అన్నారు.గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. సిబ్బంది బాధ్యతగా పని చేయాలి, బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయి అని తెలిపినారు. విధులు నిర్వహణ తోపాటు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ ఐలయ్య, డి సి ఆర్ బి ఎస్ ఐ యాకూబ్, సీసీ సందీప్, డి సి ఆర్ బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తమ్మ కూతురు పెళ్లికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం దరావత్ తండ గ్రామానికి చెందిన అంగోతు సత్తమ్మ అనే రైతు ఏప్రిల్ కరువుతో నష్ట పోవడంతో ఆ రైతు బిడ్డ పెళ్లి చేద్దామనుకుంది కానీ కరువు కాలం వచ్చేది. చేతుల సిల్లిగవ్వలేదు అప్పు తెచ్చి బోర్లు వేసాం ఆ బోర్లు కూడా పడలేదు , ఆ కుటుంబం మొత్తం బాధపడుతుంటే. ఏప్రిల్ లో విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధరావత్ తండా వచ్చి అక్కడ ఉన్న బోర్లు వేసిన రైతును పరామర్శించి మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సత్తమ్మ బిడ్డ పెళ్లికి కేసీఆర్ ఇచ్చిన అయిదు లక్షల రూపాయల చెక్కును సత్తెమ్మ కుటుంబానికి అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు మర్చిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని. బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి.మండల ప్రధాన కార్యదర్శి చింత రవి. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు ,

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 13)
తిరుమలగిరి మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిది అని అన్నారు.నాగారం మండలంలో 24 మంది లబ్ధిదారులకు గాను 9,80,000 రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటరెడ్డి పాశం యాదవ రెడ్డి బత్తుల కరుణాకర్ గట్టు లక్ష్మీకాంత్ పానుగంటి నరసింహారెడ్డి కసిరెడ్డి రామిరెడ్డి జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డా. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు**




నమస్తే హైదరాబాద్ :
భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త గ్రామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా భువనగిరి సహకారం తో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు ఉచిత అద్దాల పంపిణి కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవసరమైన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం లో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు మరియు ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గ్రామ మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలి - తహసిల్దార్ బ్రహ్మయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 13)
రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురం ఎక్స్ రోడ్ వద్ద ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ బ్రహ్మయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోద్దని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని రైతులకు తెలియచేశారు.రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే మారయ్య, ఏఒ కృష్ణ కాంత్, ఆగ్రోఫెడ్ సంస్థల జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సీఈఓ మల్లేష్,యాదగిరి,డైరెక్టర్లు కుంభం లింగయ్య, పులుసు వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. తహసిల్దార్ కార్యాలయం, రేణిగుంటలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, రాజపేటలోని ఉన్నత పాఠశాల, బసంతాపురంలోని ఇంటింటి సర్వే కార్యక్రమాలను ఆయన సందర్శించారు. రాజపేట తాసిల్దార్ కార్యాలయ రికార్డు రూమ్ సందర్శించి బయట వ్యక్తులను రానివ్వకూడదని, కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన రైతులకు నిజప్రతులు వెంటనే ఇవ్వాలన్నారు. ధరణి సబ్ రిజిస్టార్ రూమ్ దర్శించి స్లాట్ బుక్ చేసుకున్న రైతులకు వాస్తవ రికార్డుల పరిశీలన ద్వారా అందుబాటులో ఉండి సమయం ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. సిబ్బందిని కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని మీసేవ సర్టిఫికెట్స్ అన్ని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ధరణి లో రైతుల నుంచి వచ్చిన అప్లికేషన్లు సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం రాజపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం వంటవారిని విద్యార్థులను వివరాలు అడిగారు. మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా వడ్డించి పిల్లలతో మాట్లాడారు. నిర్వహణ పట్ల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. విద్యాబోధన గూర్చి అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనం నిర్మాణం పూర్తయితే తరగతి గదుల కొరత తీరుతుందని ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం కలెక్టర్ కు తెలియజేశారు. రేణిగుంట గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా మాచర్ సరిగా చూసి సీరియల్ పద్ధతిన ధాన్యం కొనుగోలు చేసి వెనివెంటనే ధాన్యమును రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. సన్న వడ్లను వెంటనే రైస్ మిల్ కు పంపించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పట్ల పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, సెక్రటరీ సిల్వేరు చంద్రశేఖర్ సిబ్బందిని అభినందించారు. బసంతాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించి ఏలాంటి తప్పులు దొరలకుండా విధించిన సమయంలో గా సర్వే పూర్తి చేయాలని ఎన్యుమ రైటర్లను ఆదేశించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, తాసిల్దార్ దామోదర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఏ ఆర్ ఐ నర్సింలు, ఎంపీ ఓ ఆవుల కిషన్ , అగ్రికల్చర్ ఏవో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్లో మణికంఠ మెస్ ఓపెనింగ్




ఘట్కేసర్ నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర టిఫిన్స్ వెనకాల నూతన మణికంఠ మెస్ ప్రారంభించిన వల్లపు రమేష్.
రమేష్ మాట్లాడుతూ తక్కువ ధరలు మణికంఠ మెస్సు ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, మిత్రులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో వచ్చేసారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం రోజున విద్యుత్ అంతరాయం ఉందని ఏ ఈ బలరాం నాయక్ తెలిపారు. ఉదయం 11:00 నుండి సాయంత్రం 16.00 గంటల వరకు కె.వి ఘట్కేసర్ ఫీడర్లో 33/11 కెవి ఘట్కేసర్ విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఘట్కేసర్ టౌన్ లో సాయినగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, మున్సిపల్ ఆఫీస్ ఏరియా, అంబేద్కర్ నగర్, ఘట్కేసర్ ఎదులాబాద్ మెయిన్ రోడ్ వైపు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బుగ్గ నగర్ కాలనీ, బృక్ బాండ్ కాలనీ, లింగలకుంట, విద్యుత్ అంతరాయంకి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# సినిమా



## నాగచైతన్యతో పెళ్లి..



టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున ఇంట్లో త్వరలోనే పెళ్లిసందడి మొదలు కానుంది. ఇప్పటికే ఉంగరాలు మార్చుకుని నిశ్చితార్థం చేసుకున్న అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ్ల త్వరలోనే వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు.ఈ ఏడాది డిసెంబర్ 4న వీరి పెళ్లి గ్రాండ్‌గా నిర్వహించనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఈ పెళ్లి వేడుక జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అక్కడ పెళ్లి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని టాక్. గ్రాండ్ వెడ్డింగ్ కోసం వేదికను సిద్ధం చేసే బాధ్యతలను ఓ ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ కు అప్పగించినట్లు సమాచారం. నాగ చైతన్య-శోభితల వివాహానికి ఇరు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులతో పాటు పలువురు సినీ, రాజకీయల ప్రముఖులు కూడా హాజరుకానున్నట్లు సమాచారం. ఈ సంగతి పక్కన పెడితే నాగ చైతన్య- శోభితల పెళ్లికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త నెట్టింట బాగా వైరలవుతోంది. అదేంటంటే.. తమకు కాబోయే అల్లుడికి శోభిత తల్లిదండ్రులు భారీగానే కట్నకానుకలు ఇవ్వనున్నారని టాలీవుడ్ లో టాక్ నడుస్తోంది. నాగచైతన్యకు రేసింగ్ కార్లంటే చాలామని తెలుసుకుని, ఒక ఆడీ కారుతో పాటు స్పోర్ట్స్ బైక్ కూడా అతనికి ఇవ్వనున్నట్లు సమాచారం. అంతేకాకుండా హైదరాబాద్‌లోనే ఓ లగ్జరీ విల్లాను ఇవ్వనున్నారట.అయితే మరోవైపు అక్కినేని కుటుంబం తమకు ఎలాంటి డబ్బు, నగలు అవసరం లేదని, తమ కొడుకుకి భార్యగా, చక్కటి ఇల్లాలుగా, జీవితాంతం తోడునీడుగా ఉంటే చాలని శోభితతో పాటు వారి కుటుంబ సభ్యులకు చెప్పినట్లు సమాచారం. అందుకే శోభిత కూడా ఎలాంటి ఆస్తిపాస్తులు తీసుకురాకుండా కేవలం బంగారం మాత్రమే కట్నంగా తీసుకొస్తోందని నెట్టింట వినిపిస్తోంది. మరి ఇందులో ఎంత నిజముందో తెలియాలంటే పెళ్లయ్యే వరకు ఆగాల్సిందే. కాగా ఎంగేజ్ మెంట్ తర్వాత ఎవరి సినిమా పనుల్లో వారు బిజీ అయిపోయారు చైతన్య, శోభిత. అయితే ఇటీవల జరిగిన ఏఎన్నార్ శతజయంతి వేడుకల్లో శోభిత కూడా తళుక్కుమంది.

## జలుబు, దగ్గుతో బాధపడుతున్నారా..?



శీతాకాలం వచ్చేసింది.. ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది.. ముఖ్యంగా చలికాలంలో జలుబు, దగ్గు అనేది సాధారణ సమస్యగా మారుతుంది.. దాదాపు ప్రతి వ్యక్తి సంవత్సరానికి ఒకసారి జలుబు, దగ్గు వంటి లక్షణాలను ఎదుర్కోవలసి ఉంటుంది.. చల్లని వాతావరణం గాలిలో తేమ %-% వాయు కాలుష్యం కారణంగా చాలా మంది అలసటతోపాటు అనేక శారీరక సమస్యలతో బాధపడుతుంటారు. ముఖ్యంగా ముక్కు కారటం, గొంతులో కఫం, దగ్గు, ముక్కు మూసుకుపోవడం లాంటి సమస్యలను ఎదుర్కొంటారు..జలుబు %-% దగ్గును మందులతో నయం చేయగలిగినప్పటికీ.. ఇంటి నివారణలతో కూడా చాలా త్వరగా వదిలించుకోవచ్చు. మీరు జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతుంటే, ఇక్కడ కొన్ని ఎఫెక్టివ్ హోం రెమెడీస్ ను ట్రైచేయడండి.. ఇవి మీ లక్షణాలను తగ్గించడమే కాదు.. త్వరగా ఉపశమనాన్ని కలిగిస్తాయి..అల్లం %-% తేనె: అల్లంలో యాంటీబయాటిక్, యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. తేనె గొంతు మంటను, దగ్గును తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక కప్పు గోరువెచ్చని నీటిలో అర టీస్పూన్ అల్లం రసం.. ఒక టీస్పూన్ తేనె కలపండి. దీనిని రోజుకు రెండు మూడు సార్లు తీసుకుంటే.. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

తులసి %-% నల్ల మిరియాలు: తులసి సహజ యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంది.. నల్ల మిరియాలు దగ్గును తగ్గించడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో.. ఒక కప్పు గోరువెచ్చని నీటిలో కొన్ని తులసి ఆకులు, 2-3 ఎండు మిరియాలు వేసి మరిగించి, దానిని వడపోసి త్రాగాలి. ఇలా చేస్తే.. దగ్గు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.వేడి నీటి ఆవిరి: జలుబు, దగ్గుతో పాటు, ముక్కు దిబ్బడ సమస్య కూడా తరచుగా సంభవిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఆవిరిని తీసుకోవడం ముక్కు తెరుచుకోవడంలో.. ముక్కుదిబ్బడ నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. దీని కోసం, ఒక పెద్ద గిన్నెలో నీటిని తీసుకుని బాగా మరిగించండి.. ఆ తర్వాత పసుపు వేసి.. ఆవిరి పట్టండి. ఇలా కొన్ని నిమిషాల పాటు ఆవిరి పట్టడం వల్ల.. ఇది ముక్కును క్లియర్ చేయడమే కాకుండా గొంతులో వాపును తగ్గిస్తుంది.. దగ్గు నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

పసుపు పాలు: జలుబు, దగ్గు చికిత్సలో పసుపు పాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఒక గ్లాసు వేడి పాలలో అర టీస్పూన్ పసుపు వేసి బాగా కలిపి నిద్రపోయే ముందు తాగాలి. ఇది గొంతుకు ఉపశమనాన్ని కలిగిస్తుంది.. శరీరం రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. ఇందులో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఇన్ఫెక్షన్ ను దూరం చేస్తాయి.

నిమ్మ %-% వేడి నీరు: నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేడి నీళ్లలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందడమే కాకుండా జలుబు, దగ్గు సమస్య కూడా తగ్గుతుంది. లెమన్ టీ లేదా లెమన్ హాట్ వాటర్ ను సిప్ చేస్తూ తాగితే.. ఈ సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

## లకారందాకా వెళ్తుందనుకున్న బంగారం ఇప్పుడు నేల చూపులు..



పసిడి ధరలు పడిపోతున్నాయి. స్టాక్‌మార్కెట్ బేర్‌మంటుంటే.. బంగారం ధర తగ్గిపోతోంది. అతివలను రారమ్మని పిలుస్తోంది బులియన్ మార్కెట్. ఐదురోజులుగా వరుసగా తగ్గుతూనే ఉంది బంగారం ధర. 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర 76వేల 850 రూపాయలకు దిగొచ్చింది. 22 క్యారెట్ల గోల్డ్ రేటు 70వేల 450 రూపాయలకు తగ్గింది. నాలుగురోజుల్లోనే 10గ్రాములపై దాదాపు 3వేల రూపాయలు తగ్గిందంటే కలయా నిజమా అని గిల్లుచూసుకుంటున్నారు పసిడిప్రియులు. ఓ దశలో 82వేల రూపాయలకు ఎగువన ఆల్‌టైం రికార్డ్‌ని నమోదుచేసిన పసిడి.. పెరుగుట విరుగుట కొరకేనన్నట్లు కొండ దిగొస్తోంది.దేశీయ బులియన్ మార్కెట్‌లో వరుసగా ఐదోరోజు బంగారం ధరలు తగ్గాయి. ఇంత సడెన్‌గా పసిడి ఎందుకంతలా తగ్గుతోందంటే.. అంతా ట్రంప్‌కి థాంక్స్ చెప్పాలి. అవును ఆయనగారు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచాకే ప్రపంచమంతా పసిడి టెక్కు తగ్గింది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి ఇంకా సమయమున్నా.. ట్రంప్ గెలుపుతో ప్రపంచ మార్కెట్ ప్రభావితమవుతోంది. అప్పటిదాకా ముట్టుకోలేరన్నట్లు మురిపించిన బంగారం ధర.. నెమ్మదిగా తగ్గుతూ వస్తోంది. ఇన్వెస్టర్లు బంగారంనుంచి తమ పెట్టుబడులను స్టాక్‌మార్కెట్‌తో పాటు ఇతర పెట్టుబడులకు మళ్లిస్తుండటం కూడా గోల్డ్ రేట్స్ డౌన్‌ఫాల్‌కి మరో ముఖ్యకారణం. మొన్నటిదాకా పసిడి దూకుడు చూస్తుంటే ఈ సంవత్సరాంతానికి పది గ్రాముల బంగారం ధర లకారం దాటుతుందనుకున్నారు. మనవల్ల కాదని మధ్యతరగతి డీలాపడేలా మిడిసిపడింది పసిడి. కానీ అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల ప్రభావం బులియన్ మార్కెట్‌ని హిట్ చేసింది. ట్రంప్ గెలవడమే ఆలస్యం బంగారం ధర తగ్గుతూ వస్తోంది. చివరికి అంచనాలు ఎలా ఉన్నాయంటే పది గ్రాముల బంగారం ధర 60 వేలదాకా వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. నాటోన్లీ ట్రంప్.. గ్లోబల్ మార్కెట్ నుంచి నెగిటివ్ సంకేతాలు, అంతర్జాతీయంగా నిల్వలు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు పసిడి ధరల్ని ప్రభావితం చేస్తున్నాయి. బంగారమే బెట్టు తగ్గించుకుంటే వెండిదేముంది. పసిడితో పాటు అదికూడా తగ్గుతోంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర లక్షా వెయ్యికి వచ్చింది. ట్రంప్ గెలవగానే డాలర్ ఒక్కసారిగా రికార్డు స్థాయికి ఎగబాకింది. దీంతో అంతర్జాతీయంగా గోల్డ్‌రేట్ ఒకే రోజు ఔన్సుకు 65డాలర్లకు పైగా పతనమైంది. డాలర్, గోల్డ్.. అవిభక్త కవలల్లాంటివి. డాలర్ విలువ పెరిగితే.. ఈక్విటీ మార్కెట్లు, బాండ్ ఈల్డ్స్‌పై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు. ఇదే సమయంలో బంగారంపై ఆసక్తి తగ్గుతుంది. పెట్టుబడులు తగ్గటంతో సహజంగానే బంగారం ధరలు తగ్గుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడిదే జరుగుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంతో డాలర్ ర్యాలీ కొనసాగుతోంది. అది పెరిగేకొద్దీ బంగారం పడిపోతుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్ నాలుగు నెలల గరిష్ఠ స్థాయికి పెరగడంతో బిక్కమొహమేస్తోంది బంగారం. ఇంతేనా.. ఇంతకంటే తగ్గుతుందా అనే మీమాసంతో వెయిటింగ్‌లో ఉన్నారు కొనుగోలుదారులు.

## తిలక్ వర్మ చెప్పింది వింటే అయిపోవుగా..




దక్షిణాఫ్రికాతో 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడగలిగాడు. సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో అతను 8 బంతుల్లో 7 పరుగులు మాత్రమే చేశాడు. దీని తర్వాత రెండో మ్యాచ్‌లో 5 బంతులు మాత్రమే ఎదుర్కొని 4 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. కానీ ఈసారి క్రీజులో ఉండి వేగంగా పరుగులు చేశాడు. కానీ 9వ ఓవర్లో వికెట్ కోల్పోయాడు. ఈ ఓవర్‌లో అతను తిలక్ వర్మ చెప్పినట్లు చేస్తే ఫలితం భిన్నంగా ఉండేదని అనిపిస్తుంది. సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో అభిషేక్ శర్మ 25 బంతులు ఎదుర్కొని 200.00 స్ట్రైక్ రేట్‌తో 50 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. కానీ ఇన్నింగ్స్ 9వ ఓవర్లో అభిషేక్ శర్మ వికెట్ కోల్పోయాడు. కేశవ్ మహారాజ్ అతన్ని తన బలిపశువుగా చేసుకున్నాడు. నాల్గోవ బంతికి అభిషేక్ భారీ షాట్ కొట్టడానికి క్రీజు నుండి బయటకు వచ్చాడు, కానీ హెన్రిచ్ క్లాసెన్ అతనిని స్టంపౌట్ చేశాడు, దాని కారణంగా అతని ఇన్నింగ్స్ ముగిసింది.అభిషేక్ శర్మ ఔట్ అయిన బంతికి ముందు తిలక్ వర్మ స్ట్రైక్‌లో ఉన్నాడు. ఆ ఓవర్ మూడో బంతికి తిలక్ వర్మ లాంగ్ ఆన్ వైపు షాట్ ఆడాడు. అతను ఈ బంతికి 2 పరుగులు చేయాలనుకున్నాడు, దాని కోసం అతను కూడా వేగంగా పరుగెత్తాడు, కానీ అభిషేక్ శర్మ 2 పరుగులు చేయడానికి నిరాకరించాడు. దీంతో స్ట్రైక్‌లో అభిషేక్ శర్మ ఉండాల్సి వచ్చింది. ఒకవేళ అభిషేక్ శర్మ రెండు పరుగులు తీసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని పలువురు నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

7 ఇన్నింగ్స్‌ల తర్వాత హాఫ్ సెంచరీ అంతర్జాతీయ కెరీర్ అభిషేక్ శర్మకు కొత్తేం కాదు. తన తొలి టీ20 మ్యాచ్‌లో ఖాతా తెరవకుండానే అవుటయ్యాడు. దీని తర్వాత రెండో మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. అయితే దీని తర్వాత అతను 8 మ్యాచ్‌లు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. అయితే ఇప్పుడు ఈ సుదీర్ఘ నిరీక్షణ ముగిసింది. గత 7 ఇన్నింగ్స్‌ల్లో అతను ఒక్కసారి కూడా 20 పరుగుల స్కోర్‌ను టచ్ చేయలేకపోయాడు. ఈ అర్ధ సెంచరీ అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు దోహదపడుతుందని చెప్పవచ్చు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..